



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
మంగళవారం | 24 జూన్ 2025





# విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాలను సాధించాలి

- తల్లులను గౌరవించాలి, ఇల్లు దాటే ముందు ఆశీర్వాదం తీసుకోవాలి
- మనల్ని రక్షించే సైనికులకు గౌరవంగా సెల్యూట్ చేయాల్సిన బాధ్యత మనది
- ఇంకొల్లులో డాక్టర్ డివిఆర్ సైనిక్ స్కూల్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్
- నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో సైనిక్ స్కూల్ ఏర్పాటు ఆనందం
- బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి: మంత్రి లోకేష్ పిలుపు








4,5 లో...

## యువనేతకు ఘన స్వాగతం

- ఏలూరి క్యాంపు కార్యాలయం వద్ద కిక్కిరిసిన రహదారి
- గజమాలతో సంఘీభావం తెలిపిన నల్లబర్లీ రైతులు
- పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఏలూరి
- అడుగడుగునా నీరాజనం పలికిన టిడిపి శ్రేణులు









## 'సుపరిపాలనలో తొలి అడుగు'





ఒంగోలు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం అమరావతి రాజధానిలో ఏర్పాటు చేసిన 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోల శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివ రావు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర లైవ్ స్టార్ సొసైటి ఛైర్మన్ షేక్ రియాజ్, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్‌లు పాల్గొన్నారు. రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌తో జిల్లా ప్రజాప్రతినిధులు పలు విషయాలు ముచ్చటించారు.

ప్రజల అర్జీలకు సత్వరమే
## పరిష్కారం చూపాలి

'మీకోసం'లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



8 లో...







# మంత్రి లోకేష్‌కు జననీరాజనం

**దారి పొడవునా ఘనస్వాగతం పలికిన మహిళలు**

**చిరునవ్వుతో అభివాదం, పలకరింపు పర్యటన ఆద్యంతం లోకేష్‌తో మంత్రి గొట్టిపాటి**

పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు సోమవారం పంగులూరు మండలంలో ఘన స్వాగతం లభించింది. అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. గంగవరంలో సైనిక్ స్కూలు ప్రారంభోత్సవానికి వెళుతున్న మంత్రి ముప్పవరం నుంచి పంగులూరు మండలంలోకి ప్రవేశించారు. మొదట ముప్పవరంలో ప్రజలు డ్వాక్రా మహిళలు లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. జనకవరం, పంగులూరు, ఆరికట్లవారిపాలెం మీదుగా గంగవరం చేరుకున్నారు. మండల కేంద్రమైన పంగులూరులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలతో అలంకరించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటన ఆద్యంతం లోకేష్‌తో ఉండి కార్యకర్తలు, అభిమానులకు కరచాలనం చేశారు. పంగులూరు బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి గొట్టిపాటి రవికుమార్ నివాళులర్పించారు. తెలుగు మహిళలు నారా లోకేష్‌కు హారతులు పడుతూ వీరతిలకం దిద్ది స్వాగతం పలికారు. భారీగా యువత మహిళలు కార్యకర్తలు తరలివచ్చి లోకేష్‌తో కరచాలనం, సెల్ఫీల కోసం ఎగబడ్డారు. నారా లోకేష్ స్వయంగా వారి సెల్‌ఫోన్ తీసుకొని సెల్ఫీలు దిగి అభిమానాన్ని చాటుకున్నారు. ఆరికట్లవారిపాలెంలో భారీగా బాణాసంచా కాల్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, జిల్లా మాజీ డైయిరీ చైర్మన్ బాలిన రామ సుబ్బారావు, పార్టీ నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, జాగర్లమూడి సుబ్బారావు (జే కేసి), బాచిన చౌదరి బాబు, బాచిన త్రివేణి బాబు,గుర్రం ఆదిశేకర్, యర్రం శ్రీనివాస్‌రెడ్డి, బోరెడ్డి ఓబుల్‌రెడ్డి, వలపర్ల సుబ్బారావు, జాగర్లమూడి భాను ప్రకాష్, కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్‌లో ఆభరణాల ప్రదర్శన



ఒంగోలు, మేజర్‌న్యూస్: మలబార్‌గోల్డ్ అండ్ డైమండ్స్ ఒంగోలు నగరంలోని కర్నూల్ రోడ్‌లో ఉన్న షోరూమ్‌లో తమ కొత్త 2.0 ప్రాజెక్ట్ లైన్ కలెక్షన్‌ను ప్రారంభించింది. ఈ ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ మోడల్స్‌తో పాటు స్టోర్ హెడ్ షామిల్ పాల్గొని, ఆభరణాలను ప్రదర్శించారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా, బ్రాండ్ ప్రాజెక్ట్ పర్‌ఫెక్షన్, సిగ్నేచర్ వెయర్, ఫ్యామిలీ గిఫ్ట్ టుగెదర్ కలెక్షన్స్ వంటి విభాగాల్లో విభిన్నమైన డిజైన్లను పరిచయం చేసింది. మలబార్ గోల్డ్ బ్రాండ్ డిజైనర్ల ప్రకారం, ఈ కలెక్షన్‌లో నిశ్చితార్థరింగులు, వివాహ బ్యాండ్లు, హారాలు, ఇతర ప్రత్యేక డిజైన్ల ఆభరణాలు ఉన్నాయి. ఈ కొత్త లాంచ్‌లో భాగంగా షోరూమ్‌లో 28 అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలు పొందిన ఉత్పత్తులు ప్రదర్శించబడ్డాయి. ఒంగోలు ప్రాంతానికి చెందిన ప్రముఖ కస్టమర్లు ఈ కొత్త కలెక్షన్‌పై ప్రగాఢ ఆసక్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక ఆఫర్లు డైమండ్ ఆభరణాలు కొనుగోలు చేసే కస్టమర్లకు డైమండ్ విలువపై 30శాతం రాయితీ, అలాగే మేకింగ్ ఛార్జీలపై 100శాతం డిస్కౌంట్ లభిస్తుంది.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**ముగిసిన సిపిఐ జిల్లా మహాసభలు**




దర్శి, మేజర్‌న్యూస్: వెనుకబడిన ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పదివేల కోట్లు రూపాయలు కేటాయించి జిల్లా అభివృద్ధికి ఖర్చు చేయాలని తద్వారా జిల్లాలో నిరుద్యోగ సమస్యకు కొంతైనా పరిష్కారం లభిస్తుందని జిల్లా సిపిఐ కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టుకు నాలుగువేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి సత్వరం పూర్తి చేయాలని కోరారు. కనిగిరి నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన జాతీయ పెట్టుబడులు ఉత్పత్తుల జోన్‌లో పరిశ్రమంలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాగార్జునసాగర్ కుడికాల రెండో దశ పేరుతో కురిచేడు వద్ద ఆగిపోయిన కాలువ నెల్లూరు జిల్లా చివరి వరకు పొడిగించి ప్రకాశం నెల్లూరు జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు తాగునీరు సాగునీరు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు రైతులకు సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని అప్పులు పాలై ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఎమ్మార్జీఎస్ పథకం కు కేంద్ర ప్రభుత్వం నిధులను పెంచాలని రోజువారి వేతనం 700 రూపాయలుగా 210రోజులు కల్పించాలని పనిముట్లు ప్రభుత్వ ఇవ్వాలని వేతనాలు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా మహాసభల్లో 25తీర్మానాలను ఆమోదించారు. జిల్లా కార్య దర్శిగా ఎమ్.ఎల్.నారాయణ, సహాయ కార్యదర్శిగా ఆర్.వెంకట్రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా కే వీరారెడ్డి, ఎస్.డి.యాసిన్, కెవి కృష్ణగౌడ్, ఎం.విజయ, వై.రవీంద్రబాబు, ఎం.రమేష్ బాబు, ఎస్‌డి మౌలాలి, ఆర్.రామకృష్ణ, పి.ప్రభాకర్, ఎం.మురళి, కే.వెంకటేశ్వర్లు, డి.శ్రీని వాస్, ఎస్.కె.కాసిం, శ్రీరామ్ శ్రీనివాస్, ఆర్.లక్ష్మి, బి.రామయ్య,ఎస్ రావమ్మ,అందే నాసరయ్య, వీ.హనుమారెడ్డి కె.వి.రమణ, ఆర్.కరుణానిధి మరో 71 మందితో నూతన సమితిని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేయుటకు కృషి చేస్తామని తెలిపారు.

# విద్యా వ్యాప్తికి కమ్మ సంఘం చేయూత

**300మంది విద్యార్థులకు భోజనవసతి ఏర్పాటు చేసిన దరిశి కమ్మ సేవా సమితి**



దర్శి, మేజర్‌న్యూస్: విద్యావ్యాప్తికి కమ్మ సేవ సంఘం కృషి చేస్తుందని అందులో భాగంగా విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందజేసి విద్యార్థులు ప్రోత్సహించినట్లు దర్శి కమ్మ సేవా సమితి అధ్యక్షులు గుర్రం ప్రసాద్ తెలిపారు. దర్శిలో గురుకుల పాఠశాలలో ప్రవేశం కొరకు విద్యార్థులకు సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. దరిశి కురిచేడు అర్ధవీడు వెలుగొండ పాఠశాలలకు కౌన్సిలింగ్ నిర్వహించగా 300మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కౌన్సిలింగ్‌కు డిసిఓడి జయ హాజరయ్యారు. కౌన్సిలింగ్‌కు వచ్చిన 300 మంది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు దర్శి కాకతీయ కమ్మ సేవా సమితి అధ్యక్షులు గుర్రం ప్రసాద్ ఆధ్వర్యంలో భోజన వసతుని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాకతీయ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యకు పెద్ద పేట వేసి విద్యార్థుల ప్రోత్సహించేందుకు పాఠశాలలు, వసతగృహాల ఏర్పాటు చేయడంతో పాటు స్కాలర్ షిప్‌లు కూడా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దరిశి కురిచేడు అర్ధవీడు వెలుగొండ పాఠశాల ప్రిన్సిపల్‌లు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రారంభమైన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్యాకల్టి డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ సోమవారం ప్రారంభమైనట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమా నూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జి క్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి తెలిపారు. కళాశాలలోని రామానుజన్ సెమినార్ హాల్‌లో ఐదు రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుంది. నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రిసెర్చ్ చెన్నై, క్విస్ ఇంజినీరింగ్ కాలేజి సంయుక్తంగా ఈఎఫ్‌డీపీ నిర్వహిస్తున్నారు. పెడగాగి స్ట్రాటజీస్ ఫర్ 21సెంచరీ అనే అంశంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించనున్నారు. ప్రొఫెసర్ కె.ఎస్ గిరిధరన్, డాక్టర్ ఎం.అనిల్‌కుమార్‌లు రిసోర్స్‌పర్సన్స్‌గా వ్యవహరిస్తున్నారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్యమెహర్ పర్యవేక్షిస్తున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి.హనుమంతరావు అధ్యక్షత వహించారు. హెచ్‌వోడీలు, డీన్‌లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.




# అంతర పంటలతో రైతులకు ఆదాయం

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో దోర్నాల మండలం పరిధిలోని గిరిజన రైతులకు కంది, మినుము పంటల సాగు యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమాన్ని కె.వి.కె కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కంది పంట, మినుము పంట రకాలు, విత్తనాలకు ఏ విధంగా విత్తన శుద్ధి చేసుకొని పొలంలో ఏ విధంగా నాటుకోవాలో లేదా వ్యవసాయ పరికరాలతో వేసుకోవాలో వివరించారు. కంది, మినుము పంటలలో ఎలాంటి సస్యరక్షణ పద్ధతులు పాటించాలో ఈ కార్యక్రమం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సేద్య విభాగ శాస్త్రవేత్త డాక్టర్ టి వెంకటేశ్వర్ రెడ్డి, గిరిజన రైతులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతులకు గ్రామాల్లో అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని దర్శి ఏడిఏ బాలాజీ నాయక్ కోరారు. మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఆర్ఎస్‌కే సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ పక్కి రొట్టె ఎరువులను రైతులు కందించి వాటి ప్రాముఖ్యతను రైతులకు తెలియజేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలు అందాలంటే ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని రైతులను కోరారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిరుమలరావు వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకీర్తి వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

**MUNICIPALADMINISTRATION DEPARTMENT**
**CHIMAKURTHY MUNICIPALITY**

Letter of Invitation

Roc.No. 246/2023/E1/ Date : 23-06-2025

Chimakurthy Municipality Intends to engage the services of the Oragnizations having similar experience, for ensuring 3rd Party Quality Control check on the works taken up in Chimakurthy Municipality.

Schedule Cost : Rs. 5,000/-

Last date for Issue of tender schedules : 26-06-2025 upto 1.00 pm
Receipt of Bids : 26-06-2025 upto 3.00 pm
Last Date of submission of applications : 26-06-2025 upto 3.30 pm
Opening of Bids : 26-06-2025 @ 4.00 pm

Commissioner
Chimakurthy Municipality

సూర్య www.suryaa.com














# విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాలను సాధించాలి

**తల్లులను గౌరవించాలి, ఇల్లు దాటే ముందు ఆశీర్వాదం తీసుకోవాలి**

**మనల్ని రక్షించే సైనికులకు గౌరవంగా సెల్యూట్ కొట్టాల్సిన బాధ్యత మనది**

**ఇంకొల్లులో డాక్టర్ డివిఆర్ సైనిక్ స్కూల్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్**

**నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో సైనిక్ స్కూల్ ఏర్పాటు ఆనందం**

**బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి: మంత్రి లోకేష్ పిలుపు**

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: బాగా చదువుకున్నవారు రాజకీయాల్లోకి రావాలని విద్యా, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా ఇంకొల్లు గంగవరం రోడ్డులో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నెలకొల్పిన డాక్టర్ డివిఆర్ సైనిక్ స్కూల్‌ను మంత్రి ప్రారంభించారు. ముందుగా సైనిక్ స్కూల్ ప్రధాన భవనంతో పాటు కంప్యూటర్, సైన్స్ ల్యాబ్, బాలబాలికల వసతి సముదాయం, క్యాంటీన్, మెస్ భవనాలను డివిఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్‌తో కలిసి మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దగ్గుబాటి చెంచురామయ్య, దగ్గుబాటి నీలమోహన్ విగ్రహాలను మంత్రి ఆవిష్కరించారు.

## గురువులను దేవుడితో సమానంగా గౌరవించాలి


ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ గురుబ్రహ్మ, గురువిష్ణు, గురుదేవో, మహేశ్వరహః అంటారు. పుట్టిన దగ్గర నుంచి చనిపోయే వరకు మన జీవితంలో గురువులు కీలకపాత్ర వహిస్తారు. నేను పదో తరగతి వరకు భారతీయ విద్యాభవన్‌లో చదివాను. ఆనాడు ఉన్న మా ఉపాధ్యాయులు, ఇంటర్ లిటిల్ ఫ్లవర్‌లో చదివినప్పుడు అధ్యాపకులు, మా గురువుగా ఉన్న ప్రొఫెసర్ రాజ్‌రెడ్డి.. ఇప్పుడు కూడా నా జీవిత ప్రయాణంలో ఎంతోమంది గురువులు నాకు సలహాలు, సూచనలు ఇస్తుంటారు. అందుకే గురువులను దేవుడితో సమానంగా గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు.

## తల్లులను గౌరవించాలి

మన జీవితంలో అన్ కండిషనల్‌గా మనల్ని ప్రేమించేది మన తల్లి. ఈరోజు పెద్దలు డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు సుందర్ పిచాయ్ గురించి చెప్పారు. నేను నిజంగానే ఆశ్చర్యపోయా... సుందర్ పిచాయ్ కోసం ఆయన తల్లి ఎన్నో త్యాగాలు చేశారు. తల్లుల త్యాగల వల్ల మనం చదువుకోగలుగుతున్నాం. తల్లుల త్యాగాల వల్ల మనం ఈ స్థాయికి వస్తున్నాం. అందుకే మనం తల్లులను గౌరవించాలి. ఇల్లు దాటే ముందు తప్పనిసరిగా తల్లి ఆశీర్వాదం తీసుకుని బయలుదేరాలని విద్యార్థిని, విద్యార్థులను కోరారు.


## విద్య వల్లనే జీవితంలో మార్పులు

పెద్దలు డాక్టర్ వెంకటేశ్వరరావు నాయకత్వంలో ఈ సైనిక్ స్కూల్‌ను ఏర్పాటుచేసి మారుమూల ప్రాంతానికి ఏకంగా ఒక సైనిక్ స్కూల్‌ను తీసుకురావడం అభినందనీయం. నేను బలంగా నమ్మేది





పేదరికం నుంచి బయటకు రావాలంటే అద్భుతమైన విద్యను అందించాల్సిన అవసరం ఉంది. విద్య వల్లే మన జీవితాల్లో అద్భుతమైన మార్పులు వస్తాయి. ఆనాడు విజనరీ వ్యక్తి దగ్గుబాటి వెంకటేశ్వర రావు తండ్రి దగ్గుబాటి చెంచురామయ్య విద్యా శక్తి ఏమిటో తెలుసుకుని 1980ల్లోనే అద్భుతమైన విద్యాసంస్థలను ఏర్పాటు చేశారు. ఇంటర్, డిగ్రీ, పీజీ కాలేజీలను ఏర్పాటుచేసి నిరుపేద కుటుంబాల పిల్లలకు ఆనాడు నాణ్యమైన విద్యను అందించారని కొనియాడారు. ఆయన వారసత్వాన్ని కొనసాగించేందుకు మా పెదనాన్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పెద్దమ్మ దగ్గుబాటి పురంధేశ్వరి, తమ్ముడు హితేష్, చెల్లి నివేధిత పేరిట అద్భుతమైన స్కూల్స్‌ను ఏర్పాటు చేశారు. కేజీ నుంచి పీజీ వరకు అద్భుతమైన విద్య అందించాలనే లక్ష్యంతో దగ్గుబాటి కుటుంబం పని చేస్తోందని తెలియజేశారు.



## పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి

ఇక్కడ పిల్లలను చూస్తుంటే దేవాన్ష్ గుర్తుకు వస్తున్నాడు. దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. ఆ పరీక్షలు జయించే శక్తి కూడా ఇస్తాడు. ఒక్క ఎగ్జామ్‌లో ఫెయిల్ అయితే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మనం భయపడాల్సిన అవసరం లేదు. జీవిత ప్రయాణంలో మనం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటాం. మనందరం రోడ్ లెస్ ట్రావెల్ ఎంచుకోవాలి. కష్టమైన మార్గమైనా ఎంచుకోవాలి. 40 ఏళ్లుగా గెలవని మంగళగిరిని ఎంచుకుని నేను పోటీచేశా. మొదటిసారి ఓడిపోయా. రెండోసారి కసితో పనిచేసి రాష్ట్రంలో మూడో అత్యధిక మెజార్టీతో విజయం సాధించాను. నన్ను ఎంతో ఎగతాళి చేశారు. గెలుపే లక్ష్యంగా పెట్టుకుని పనిచేశా.. పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.

## రాజకీయాల్లోకి రావాలి

రెండో సాహసోపేత నిర్ణయం విద్యాశాఖ తీసుకోవడం. చాలామంది వద్దన్నారు. ఛాలెంజ్‌లు అంటే నాకు చాలా ఇష్టం. ఆ ఛాలెంజ్‌లు స్వీకరిస్తా. ఏపిలో ప్రభుత్వ విద్య ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని చెప్పడం జరిగింది. విద్యాశాఖలో సంస్కరణలు తీసుకువచ్చాం. దేశం మొత్తం రాష్ట్రం వైపు చూసేలా విద్యావ్యవస్థను తీర్చిదిద్దే బాధ్యత మన ప్రభుత్వం తీసుకుంటుంది. పిల్లలు ఛాలెంజ్‌లను నవ్వుతూ స్వీకరించాలి. విశాఖలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 3 లక్షల మందికి పైగా యోగసనాలు వేసి గిన్నీస్ రికార్డ్ సాధించాం. ఇందుకు మంత్రుల సంఘం ఛాలెంజ్‌గా తీసుకుని పనిచేశాం. యువతకు ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. అనేక పెట్టుబడులు తీసుకువస్తున్నాం. బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి. దేశంలో మార్పు కోసం కష్టపడాలి. రాజకీయల ద్వారా ఆ మార్పు తీసుకురావాలి. బాగా చదవండి. జీవితంలో సెటిల్ అయి దేశానికి సేవ చేసేందుకు తిరిగి రాజకీయాల్లోకి రావాలని కోరుతున్నానన్నారు.

## లక్ష్యంతో సైనిక్ స్కూల్ ఏర్పాటు: దగ్గుబాటి వెంకటేశ్వరరావు

ఫీల్డ్ మార్షల్ మానెక్‌షా లాంటి వారు కొంతమందైనా తయారు కావాలనే లక్ష్యంతో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటుచేసినట్లు మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ముందుగా డీవీఆర్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్ మాట్లాడుతూ నాన్నగారి పేరుతో సైనిక్ స్కూల్‌ను ప్రారంభించడం చాలా గర్వంగా ఉంది. స్కూల్‌కు నాన్నగారి పేరు పెట్టడం, మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉంది. ఏపిలో మూడో సైనిక స్కూల్ ఇది. విద్యార్థులను మిలటరీ ఆఫీసర్స్ స్థాయికి తీసుకెళ్లడమే మా లక్ష్యం. మిలటరీ ట్రైనింగ్, ఫిజికల్ ఎడ్యుకేషన్‌తో పాటు వ్యక్తిత్వం, క్రమశిక్షణ నేర్పుతాం. మనదేశానికి సేవ చేసే గొప్ప అవకాశం ఈ స్కూల్ ద్వారా వస్తుందని నమ్ముతున్నాను.

## సమాజంలో రుగ్మతలను తొలగించేదే నిజమైన విద్య

ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే ధృడసంకల్పంతో సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేయడం జరిగింది. సమాజంలో రుగ్మతలను తొలగించేదే నిజమైన విద్య. ఇక్కడ శారీరక, మానసిక ధృడత్వంతో పాటు దేశభక్తిని పెంపొందించే విద్యను అందించడం జరుగుతుంది. తల్లికి వందనం ద్వారా నేడు అందరికీ సాయం అందించడం జరుగుతోంది. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అందరి భాగస్వామ్యం అవసరమన్నారు.

## సైనిక్ స్కూల్ సక్సెస్ కావాలి

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ మనది పూర్తిగా గ్రామీణ ప్రాంతం. ఇక్కడ శ్రమను నమ్ముకుని ఎంతోమంది ఉన్నతస్థాయికి ఎదిగారు. ప్రతి గ్రామం నుంచి ఇంజనీర్లు, డాక్టర్లు, సైనికులుగా ఎదిగిన వారున్నారు. ఈ ప్రాంతంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయడం అభినందనీయం. పర్చూరు నియోజకవర్గానికి ఏ అవసరం వచ్చినా మంత్రి నారా లోకేష్ అండగా నిలుస్తారు. పొగాకు రైతుల సమస్యను పరిష్కరించారు. సమర్థులైన వ్యక్తులకు సముచిత స్థానం కల్పించినప్పుడు పేదలకు న్యాయం జరుగుతుంది. సైనిక్ స్కూల్ సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను.

## ఎంతమంది పిల్లలున్నా 'తల్లికి వందనం' ఘనత కూటమిదే

మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ డీవీఆర్ సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసిన దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎంపీ పురందేశ్వరి, హితేష్ చెంచురామ్‌కు అభినందనలు. వెనుకబడిన ప్రాంతంలో సైనిక్ స్కూల్ ఏర్పాటుచేయడం అభినందనీయం. వెన్నుచూపని వీరత్వం సైనికుల సొంతం. ఇలాంటి అవకాశాన్ని ఈ ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 'తల్లికి వందనం' రూ.10 వేల కోట్లు ఖాతాల్లో జమ

మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ మేం అందరం తెలుగు మీడియంలో చదువుకుని పిల్లలను ఇంగ్లీష్ మీడియంలో చదివిస్తున్నాం. సైనిక్ స్కూల్ ద్వారా మంచి అధికారులను తయారు చేయాలనే లక్ష్యం నెరవేరాలని కోరుకుంటున్నాను. దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఒక్కరోజే తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాల్లో రూ.10 వేల కోట్లు జమ చేయడం జరిగింది. గతంలో ఎంతమంది పిల్లలు ఉన్నా ఒక్కరికే ఇచ్చారు. ఇద్దరు పిల్లల్లో ఎవర్ని చదివించుకుంటారో తేల్చుకో అంటూ తల్లులకు పరీక్ష పెట్టారు. ఇప్పుడు ఎంతమంది ఉన్నా అందర్నీ కూటమి ప్రభుత్వం చదివిస్తోందని వివరించారు. అంతకుముందు కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి, డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్‌లు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎమ్మెల్యే వి.నరేంద్ర వర్మ, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, మాజీ ఎమ్మెల్యే గరటయ్య, బాపట్ల కలెక్టర్ జె.వెంకట మురళి, బాపట్ల ఎస్పీ తుషార్ డూడీ తదితరులు పాల్గొన్నారు.











# యువనేతకు ఘన స్వాగతం

**పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు, నాయకులు, రైతులు**

**ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం వద్ద కిక్కిరిసిన రహదారి**

**గజమాలతో సంఘీభావం తెలిపిన నల్లబర్లీ రైతులు**

**పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఏలూరి**

**ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో భారీ కాన్వాయ్‌గా కదిలిన నేతలు**

**అడుగడుగునా నీరాజనం పలికిన టిడిపి శ్రేణులు**

**గంగవరంలో పూలవర్షంతో స్వాగతం పలికిన ప్రజలు**

పర్చూరు నియోజకవర్గంలో పర్యటించిన యువనేత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు సోమవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారధ్యంలో క్యాంపు కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. తొలుత ఉదయం 7 గంటలకే నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకున్న యువ నేత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అలాగే మంత్రులు గొట్టి పాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామిలు మంత్రి లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం వద్ద హైవేపై నల్లబర్లీ పొగాకు రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మంత్రి నారా లోకేష్ ఫోటోలతో నల్లబర్లీ పొగాకు రైతులకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ రైతులు భారీ గజమాల తో మంత్రిని సత్కరించారు. ఈ సందర్భంగా బర్లీ పొగాకు రైతన్నం కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చిరస్మరణీయం, చారిత్రాత్మకమని కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఫ్లెక్సీలను ప్రదర్శించారు. అనంతరం భారీ కాన్వాయిగా కొలలపూడి, ముప్పవరం, పంగులూరు, ఆరికట్లవారిపాలెం మీదుగా గంగవరం చేరుకున్నారు. గంగవరంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు అందించి పూలమాలలు వేస్తూ పూలవర్షం కురిపించారు. అడుగడుగునా యువనేతకు వీర తిలకం దిద్దుతూ నీరాజనం పలికారు. జై లోకేష్ జై జై లోకేష్, జై ఏలూరి జై జై ఏలూరి జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గంగవరంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఏలూరితో కలిసి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు.















సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## యువతపోరుకు వెళ్లిన పార్టీ శ్రేణులు



కొండేపి, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు యువత పోరు పేరుతో చేపట్టిన కార్యక్రమానికి యువజన విభాగం ఆధ్వర్యంలో సోమవారం ప్రకాశం జిల్లా ఒంగోలు కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి యువత భారీ స్ధాయిలో యువత పోరుకు వెళ్ళారు. ముఖ్యంగా మండలంలోని మిట్ట పాలెం గ్రామం నుండి ఉప సర్పంచ్ మండవ మాలకొండయ్య ఆధ్వర్యంలో యువత పెద్ద సంఖ్యలో యువత పోరు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఒంగోలుకి బయలుదేరారు.

## వల్లూరు దేవస్థానం వేలం పాట ఆదాయం రూ.2,64,000లు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లూరమ్మ తల్లి దేవస్థానమునకు పాత సామాను బహిరంగ వేళ వేయడం ద్వారా రూ.26,400 ఆదాయము లభించినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి బి.రమేష్ బాబు తెలిపారు. దేవాలయానికి సంబంధించిన నిరుపయోగంగా ఉన్న పాత ఇనుము సుమారు 1,100 కిలోలు, పాత జనరేటర్1, ఇత్తడి గంటలు సుమారు 500 కిలోలుకు సంబంధించి సామానుకు బహిరంగ వేలంవేయగా వేలంపాట ద్వారా దేవస్థానమునకు రూ.2,64,000 ఆదాయం లభించినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి బి.రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంకు పరిశీలకులుగా దేవాదాయ శాఖ అధికారి సిహెచ్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేత



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్:మండల పరిధిలోని నందనవనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన ఆకుమళ్ళ గాలయ్యాచారి ధర్మపతీ వెంకటలక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడైన మాజీ సర్పంచ్ నాగబ్రహ్మాచారి, మెహనరావులు 5 వేల రూపాయలు విలువగల భోజన ప్లేట్లు, గ్లాసులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాలకొండయ్య మాట్లాడుతూ దాతల సహకారం అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ శ్రావణి, ఉపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు, మోషే, రంగారావు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెద్ద అంజయ్య చిత్రపటానికి ఎస్‌టిఆర్ నివాళి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తిమ్మారెడ్డి పల్లి పంచాయితీలోని ఆవుల వారి పల్లి గ్రామానికి చెందిన ఎన్.పెద్ద అంజయ్య దశదినకర్మలో పాల్గొని నివాళులు అర్పించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంజయ్య కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చావలిలో ఓ ప్రైవేట్ సంస్థ ఘరానా మోసం

- రూ.2 కోట్లు విలువైన బంగారు ఆభరణాలతో ఉడాయింపు
- జిల్లా ఎస్పీని ఆశ్రయించిన బాధితులు
- మణికంఠ సొసైటీ కంపెనీపై విచారణకు ఆదేశించిన ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: తక్కువ వడ్డీ పేరుతో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టుకుని కోట్లాది రూపాయల విలువ గల బంగారు ఆభరణాలతో ఉడాయించి మణికంఠ సొసైటీ తాకట్టు పేరుతో ఓ ప్రైవేట్ కంపెనీ ఘరానా మోసానికి పాల్పడింది. తెనాలికి చెందిన మణికంఠ సొసైటీ సంస్థ వేమూరు నియోజకవర్గం చావలిలో తమ బ్రాంచిని ఏర్పాటు చేసి పేద ప్రజలకు తక్కువ వడ్డీతో నగలు తాకట్టు పెట్టుకుంటామని నమ్మబలికింది. దీంతో వ్యవసాయానికి అవసరమైన ఎరువులు పురుగు మందులు కోనేందుకు ఉన్న నగలు తాకట్టు పెట్టారు. ఇదంతా కొంతకాలం బాగానే ఉన్నప్పటికీ..ఇక డబ్బులు కట్టి నగల తెచ్చుకుందామనే వెళ్లి చూసేసరికి సంస్థ బోర్డు తిప్పేసింది. మెయిన్ బ్రాంచ్ అయిన తెనాలికి వెళ్లి ప్రశ్నించగా పొంతన లేని సమాధానం చెబుతున్నారు. తమ బంగారం ఇవ్వాలని అడిగితే కంపెనీ వారు తమపై దౌర్జన్యం చేస్తున్నారని.. తమకు న్యాయం చేసి ఆదుకోవాలని బాధితులందరు కలసి సోమవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడిని కలిశారు. దళిత సంఘాల నాయకుల ద్వారా తమ సమస్య పై జిల్లా ఎస్పీకి వినతి పత్రం కూడా ఇచ్చారు. దీంతో సానుకూలంగా స్పందించిన జిల్లా ఎస్పీ వేమూరు సిఐతో ఫోన్లో మాట్లాడి ఎవరైతే బంగారం తీసుకుని తిరిగి ఇవ్వకుండా ఉన్నారో ఆ కంపెనీ పై విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం అధ్యక్షులు డాక్టర్ చారువాక మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సైబర్ నేరాలు పెరుగుతున్నా యని పేదలని వాళ్ళ ఆర్థిక ఇబ్బందులు చూసి వాళ్లకి ఉన్నటువంటి ఇంటి స్థలాలను బంగారాలను పెట్టుకుని అప్పులు ఇచ్చి తీరా ఆ యొక్క పొలాలు స్థలాలని బంగారాన్ని ఇవ్వకుండా ఈ విధంగా వేధిస్తున్నారని ఈ సైవారు నేరగాలను పోలీసులు ఎప్పటికప్పుడు పసి కట్టాలని ఆయన అన్నారు జిల్లా ఎస్పీ ని కలిసిన వారిలో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతిదీ శీలం రోజున బాబుఏ యువ పర్సనల్ వ్యక్త అంబేద్కర్ వాది కాటి విజయకుమార్ భీమ్ ఆర్మీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినయ్ రాజు దాసి నాగేశ్వర రావు గుడిపాటి మోజస్ తుళ్లూరు యోహాను ఉన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో మెరుగైన సౌకర్యాలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో పేద మధ్యతరగతి రైతు, రైతు కూలీల కుటుంబాలకు చెందిన వారు తమ బిడ్డలను చదివించుకునేందుకు ప్రభుత్వం విద్యా బోధనలో అన్ని ఏర్పాట్లు చేసి మెరుగైన విద్యను అందిస్తున్నట్లు త్రిపురాంతకం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవిడ్ అన్నారు. సోమవారం నేటి దినపత్రిక సూర్య ప్రతినిధి ప్రిన్సిపాల్ దేవిడ్‌తో పలు విషయాలపై కలిశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దేవిడ్ మాట్లాడుతూ త్రిపురాంతకం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం చదువుకునే విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు ఉన్నాయని అందులో సదుపాయాలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు చదువుకునేందుకు టెస్ట్ పుస్తకాలు నోట్ పుస్తకాలు ఉచితంగా అందజేస్తూ మధ్యాహ్నం భోజన సౌకర్యం కూడా కల్పిస్తూ కార్పొరేట్ కళాశాలలో లక్షల రూపాయలు చెల్లించి దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడకుండా మం డల కేంద్రమైన త్రిపురాంతకం లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలని సమ కూర్చి ప్రభు త్వం మెరుగైన విద్యను బోధిం చేందుకు అన్ని విధాల విద్యా నైపుణ్యం కలిగిన చురుకైన బోధకులు ఉన్నారని కళాశాలలో శాస్త్ర పరిశోధన చేసేందుకు లేబరేటరీస్ కూడా ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. త్రిపురాంతకం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు క్రమశిక్షణ కలిగిన విద్య బోధనతో ఉన్నత స్థాయి చదువు లకు మరో ప్రాంతానికి చదువు కునేందుకు ఎంతో దోహదపడుతుందని ప్రిన్సిపాల్ దేవిడ్ తెలిపారు.

## మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా పశ్చిమ ప్రకాశం మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లాను త్వరితగతిన ప్రకటించాలని కోరుతూ మార్కాపురం జిల్లా సాధన సమితి జిల్లా అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది నూతలపాటి దేవరాజ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్ ఆధ్వర్యంలో సోమవారంన సబ్ కలెక్టర్ కార్యాలయం లోని పరిపాలన అధికారికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపూర్ జిల్లాను వెంటనే ప్రకటించాలని కోరారు. మార్కాపూర్ జిల్లా సాధన సమితి జిల్లా సాధన కోసం గత 10 సంవత్సరాలనుండి నిరంతరం పోరాటం చేస్తూనే ఉందని తెలిపారు. కాబోయే మార్కాపురం జిల్లాలో కర్నూలు జిల్లాలోని (శ్రీశైలం-సున్నిపెంట) మండలాన్ని కలపాలని డిమాండ్ చేశారు. మార్కాపురం జిల్లా ప్రకటన చేస్తే పశ్చిమ ప్రకాశ జీవనాధారమైన వెలుగొండ ప్రాజెక్టు కూడా త్వరితగతిన పూర్తవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పశ్చిమ ప్రకాశం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా సాధన సమితి జిల్లా అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది నూతలపాటి దేవరాజ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శీలం రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

## నందీశ్వరునికి ప్రత్యేక పూజలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జేష్ఠ మాసం సోమవారం శివునికి ప్రీతికరమైన మాస శివరాత్రి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాలలో ప్రత్యేక అభిషేకాలు బిల్వార్చనలు ప్రదోష కాలంలో నందీశ్వరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒంగోలు లాయర్ పేట షిరిడి సాయి బాబా మందిరంలో ఉపాలయంగా ఉన్న శ్రీ రాజ సిద్దేశ్వర మరకత శివలింగానికి, కేశవ స్వామి పేటలోని కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో, కొత్తపట్నం బస్టాండ్, తూర్పు పాలెం శివాలయం గంగా పార్వతి రాజరాజే శ్వర దేవ స్థానంలో, అంజయ్య రోడ్డులో ఏకేవీకే కాలేజ్ దగ్గర శివ సాయి పంచముఖ శివాలయంలో,



సంతపేట షిరిడి సాయిబాబా మందిరంలో ఉపాలయంగా ఉన్న కాశీ విశ్వే శ్వరుని దేవ స్థానంలో, సాయంత్రం నందీశ్వర స్వామికి అభిషేకం అష్టోత్తర పూజల నిర్వహించారు.



## దళితులకు, ముస్లింలకు రక్షణ కల్పించాలి: షేక్ జిలాని

చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో దళిత, ముస్లిం వర్గాలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరుతూ సోమవారం చీరాల తాసిల్దార్ కార్యాలయం ఎదుట దళిత బహుజన పార్టీ నేతలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా దళితులను అవమానపరిచిన కొన్ని ఘటనలలో నిందితులను శిక్షించాలని డీటీకి వినతిపత్రం అందజేశారు. దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిల్లాని మాట్లాడుతూ ఇటీవల కాలంలో మంగళగిరిలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న దళితులపై అహంకార మదంతో కొందరు పసుపు నీళ్లు చల్లడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అదేవిధంగా నిన్నటి రోజున దళిత వర్గానికి చెందిన ఉద్యోగ అనే కారణంతో పై అధికారి అహంకారం తో దళిత ఉద్యోగిని నేలపై కూర్చోబెట్టి పనులు చేయిం చడం సిగ్గుమాలిన చర్య అన్నారు. రాష్ట్రంలో అనేక చోట్ల దళిత ముస్లింలకు తీవ్రమైన అవమానం జరుగుతుందని ఈ వివక్షతను అరికట్టెందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రహీం, ఇక్బాల్, సుబ్బారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందని ఉప్పుగుండూరు వివేకానంద సేవా సమితి సభ్యులు మాచవరపు చిరంజీవి అన్నారు. మండలంలో పెదగంజాంలోని బుచ్చిగుంట సంఘం ఎంపీపీ స్కూల్ నందు ఉప్పుగుండూరు వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దాత పావులూరి శివాజీ వారి తాతయ్య బాలయ్య జ్ఞాపకార్థం సమీకరించిన నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలను పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠశాల ప్రధానో పాధ్యాయులు పి. చిరంజీవి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం, జాతి అనే తేడాలు ఉండవని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి వేళ్ళాలని అంకాక్షించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు, మహేందర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# యుగంధర్‌రెడ్డి రైతులకు అందించే సేవలు మరువలేనివి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల వ్యవసాయ శాఖ అధికారిగా గత మూడు సంవత్సరాల నుంచి ఇక్కడ పనిచేస్తున్న డి.యుగంధర్ రెడ్డి ఈ మండలంలోని రైతులకు అందించే సేవలు మరువలేవని సింగరాయ కొండ వ్యవసాయ శాఖ ఏడిఏ నిర్మల కుమారి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో బదిలీపై వెళ్లిన యుగంధర్ రెడ్డికి వీడ్కోలు సభ కార్యక్రమం నూతనముగా మండలం వ్యవసాయ శాఖ అధికారి బాధ్యతలు చేపట్టిన ఐ.కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఈ వీడ్కోలు సభ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సన్మానం గ్రహిత యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మండలం తను విధులు చేపట్టి మూడు సంవత్సరాల కాలంలో వ్యవసాయం అంటే రైతులు రైతులు అంటే వ్యవసాయం అనే ముఖ్య ఉద్దేశంతోనే ఈ మూడేళ్ల పరిపాలనలో రైతులను కలుపుకొని ప్రభుత్వం నుంచి వస్తున్న సబ్సిడీ రాయితీల ద్వారా ఏ రైతు ఏ పంటకు ఎంత మోతాదులో ఎరువులు వాడాలో రైతులకు అర్థమయ్యే రీతిలో బోధించి అవగాహన కల్పించడం వ్యవసాయశాఖ కార్యాలయం ముఖ్య ఉద్దేశం అన్నారు. అయితే ప్రభుత్వం నుంచి కల్పిస్తున్న సబ్సిడీ రాయితీలు రైతులకు ఒక వరం అని మరోసారి గుర్తు చేశారు. అయితే ఈ మూడేళ్ల పరిపాలనలో రైతులకు అధికారులు కలిసి మనిషి పనిచేయటమే తన కర్తవ్యం అని ఈ సందర్భంగా ఆయన తెలియపరిచారు. అయితే రైతులతోపాటు డీలర్లు ఇప్పటివరకు తనకు ఎటువంటి మర్యాద గౌరవం ఇచ్చారో ఈ మండలంకు నూతనంగా వచ్చిన ఐ.కాశీ విశ్వనాధుకు అంతే మర్యాదతో చూడాలని ఈ విషయాన్ని గుర్తు చేశారు ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమేనని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం సన్మానం గ్రహీత యుగేంధర్‌రెడ్డికి సాల్వతో ఘనంగా గ్రామ సచివాల వ్యవసాయ సంచాలకులు సత్కరించారు. ఈ వేడుకలకు ఉలవపాడు ఏవో విజయ్ ఎర్రగొండపాలెం ఏవో కెవి శేషారెడ్డి, సింగరాయకొండ ఏవో పూర్ణ, ఒంగోలు ఏవో కిషోర్, నాగలప్పలపాడు, పొన్నలూరు మండలాల ఏవోలు, విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 28న 'ఛలో తెనాలి'

## కరపత్రాలు విడుదల చేసిన దళిత నాయకులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 28వతేదీన తెనాలిలో దళిత యువకులపై పోలీస్ దాష్టికానికి నిరసనగా జరుగు ఛలో తెనాలి కార్యక్రమం కరపత్రాలను దళిత నాయకులు విడుదల చేసారు. ఒంగోలు సిపిఐ పార్టీ కార్యాలయంలో సోమవారం దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరవాది సుబ్బారావు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి. రఘురామ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ధార అంజయ్య, న్యాయవాది రాఘవులు, మాల సంఘాల జేఏసి చైర్మన్ కొప్పోలు ఏడుకొండలు, తదితరులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్‌రావు భారత్ పార్టీ అధ్యక్షులు రామలింగం, పాటిపండ్ల సిద్దయ్య, వై శివారెడ్డి, మిడసల మల్లికార్జున రావు, పిల్లి మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# శ్యాంప్రసాద్‌ముఖర్జీ బలిదాన్ దివస్ సేవలు చిరస్మరణీయం: శెగ్గెం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒకే దేశం, ఒకే ప్రధాని, ఒకే రాజ్యాంగం అనే నినాదంతో భారతీయ జనతా పార్టీ స్థాపకులు, పూర్వ జనసంఘ్ నాయకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బి. విజయరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖర్జీ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తల్లి పేరిట మొక్కలను బీజేపీ నాయకులు నాటారు. ఈ సందర్భంగా విజయరావు మాట్లాడుతూ హిందూ ధర్మం కోసం రాజకీయ పార్టీని స్థాపించిన నాయకుడని, ముస్లిం లీగ్ జిన్నా ద్విజాతి చర్యలను బాహాటంగా వ్యతిరేకించారని, క్యాబినెట్లో శాఖ మంత్రిగా పనిచేస్తూ కూడా దేశ విభజనను వ్యతిరేకించారని కాంగ్రెస్ నుండి బయటకు వచ్చి జన సంఘ్ ఏర్పాటు చేశారని, తరువాతి కాలంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగినదని వివరించారు. వరుసగా మోదీ సారధ్యంలో మూడు పర్యాయాలుఅధికారం చేపట్టి ప్రస్తుతం అధికారంలో కొనసాగుతున్న భారతీయ జనతా పార్టీ దేశ రక్షణకు, ప్రజల సంక్షేమానికి పాటుపడుచున్నదని జిల్లా బీజేపీ అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తాజా మాజీ అధ్యక్షులు పీవీ శివారెడ్డి, కృష్ణా రెడ్డి, మహిళ మోర్చా ఇంచార్జ్ తీగల సత్యవతి, ధనిశెట్టి రామునాయుడు, నాగేంద్ర యాదవ్, సీతారామయ్య, రాజశేఖర్, నాగేశ్వరావు, శివాజీ, గుర్రం సత్యం, కటారి సుధాకర్, హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థి చదువుకి శ్రీ విశ్వవికాస భారతి సేవా సంస్థ సహకారం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ తరపున బొమ్మరిల్లు అనాధ శరణాలయంలో ఉన్నటువంటి కందెపి సుదర్శన్ పేద విద్యార్ధిని 2025-26 విద్యాసంవత్సరానికి గాను శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఒంగోలు ఆంధ్రకేసరి కాలేజీలో ఎంఎల్‌టి కోర్సుల్లో దాతల సహకారంతో చేర్పించారు. ఈ సేవా కార్యక్రమంలో గౌరవ సలహాదారులు దేవూరి వెంకట్రావు, అధ్యక్షులు అద్దేపల్లి శివరామరాజు, శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ వ్యవస్థాపకులు పోతులూరి శివ బ్రహ్మాచార్యులు, గౌరవ సలహాదారులు నిమ్మల అనిల్ కుమార్, బ్రహ్మశ్రీ కొండిపర్తి లీలాజయకృష్ణ మాచార్య, తదితరులు పాల్గొన్నారు. బొమ్మరిల్లు నిర్వాహకులు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొని విద్యార్థిని కాలేజీలో జాయిన్ చేశారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీకి సూర్యకల్యాణ్‌చక్రవర్తి ఘన నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 'ఏక్ దేశ్ మే దో విధాన్ - ఏక్ దేశ్ మే దో నిశాన్ ఏక్ దేశ్ మే దో ప్రధాన్ నహీ చలేంగే నహీ చలేంగే' అంటూ కాశ్మీర్ కోసం పోరాడిన మహనీయులు, జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి అన్నారు. ఒంగోలులోని 37వ వార్డు, 39వ బూతు పరిధిలోని సమతానగర్ ఫస్ట్ లైన్‌లో, 5వ మండలం 73వ వార్డు పరిధిలోని మారుతి నగర్ 3వ లైన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన శ్యాంప్రసాద్ ముఖర్జీ పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అఖండ భారతదేశ స్ఫూర్తిని గుండెగుండెలోనూ రగిలించిన పేజ్ ములుగుట్టు జాతీయవాది, నిరాడంబరతకు నిదర్శనంగా నిలిచిన గొప్ప జననేత శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని ఆయన కొనియాడారు. ఈసందర్భంగా ఆయన గొప్పతనాన్ని, చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం సూర్య కల్యాణ్ చక్రవర్తి మొక్కలు నాటి, మొక్కలను పంపిణీ చేశారు . ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు, 5వ మండలానికి చెందిన బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గానాల రామమూర్తి వర్ధంతి



పొదిలి, మేజర్ న్యూస్: స్థానిక విశ్వబ్రాహ్మణ ఆరామ క్షేత్రంలో పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రావ్‌బహదూర్ పండిత గానాల రామమూర్తి 89 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు శామంతపూడి నాగేశ్వరరావు హాజరై గానాల కృషిని కొనియదారు. ముందుగా గానాల రామమూర్తి చిత్రపటానికి విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విశ్వబ్రాహ్మణ నాయకులు నూతక్కి నాగేశ్వరరావు,ఆరికట్ల ప్రసాద్, చంద్రశేఖర్, కొటయ్య, నారాయణ, గోవిందయ్య, బ్రహ్మం, మహిళ నాయకురాలు వినుకొండ శ్యామల పాల్గొన్నారు.

# నేతపాలెంలో కొండచిలువ హల్ చల్

## భయాందోళనకు గురైన స్థానికులు



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని నేతపాలెం లోని ఓ ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి 10 అడు గుల కొండచిలువ హల్ చల్ సృష్టించింది.దీంతో ఆ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. అర్ధరాత్రి గాఢ నిద్రలో ఉన్న స్థానికులు కొండచిలువ సంచరిస్తుందనే విషయాన్ని తెలుసు కొని భయబ్రాంతులకు గురయ్యారు. చిమ్మ చీకటిలో ఏ ఇంటిలోకి కొండచిలువ ప్రవేశిస్తుందోనని అక్కడ ప్రజలు భయాందోళనకు గురై తెల్లవార్లు కంటిమీద కునుకు లేకుండా జాగారం చేశారు. దీంతో ఇంటి యజమాని మార్కాపురం స్నేక్ క్యాచర్‌కు సమాచారం అందించారు. స్నేక్ క్యాచర్ వచ్చి కొండచిలువ పట్టుకునేంతవరకు స్థానికులు భయం గుప్పెట్లో, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెళ్లదీశారు. షేక్ బాషాక్యాచర్ కొండచిలువ పట్టుకోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఊపిరిపించుకున్నారు. ఆ ప్రాంతంలో మరో 2 కొండచిలువలు కనిపించినట్లు స్థానికుల తెలిపారు

# ప్రకాశం, బాపట్ల జిల్లాల అసిస్టెంట్ డైరెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన మదర్‌వలి



పొదిలి, మేజర్‌న్యూస్: ప్రకాశంజిల్లా దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యాలయంలో ప్రకాశం బాపట్ల జిల్లాల అసిస్టెంట్ డైరెక్టర్గా నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ సువార్త ను సోమవారం నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు ముల్లా. మధర్‌వలి మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. జిల్లాలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అందుకు స్పందించిన ఆమె దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# జిల్లా పోలీసు 'మీకోసం'కు 83 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్ న్యూస్: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసంకు 83 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా నలుదిక్కులా నుండి వచ్చిన పిర్యాదుదారులతో అధికారులు ముఖా ముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదుల గురించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, జాబ్ ఫ్రాడ్, కుటుంబ సమస్యలు, చీటింగ్, ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్సీ,ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, యస్పి ఎస్పై ఏ. ఆంజనేయులు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దామచర్లను కలసిన ఎక్సైజ్ సూపరింటెండెంట్ షేక్ అయేషా బేగం



ఒంగోలు, మేజర్ న్యూస్: ఒంగోలు ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా నూతనంగా నియమితులైన షేక్ అయేషా బేగం సోమవారం ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌ను కలిశారు. ఒంగోలులోని దామచర్లను నివాసంలో మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం పలు విషయాలు చర్చించుకున్నారు.

## లోకేష్, పురంధేశ్వరి, గొట్టిపాటిలను మర్యాదపూర్వకంగా కలసిన బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు



పొదిలి, మేజర్‌న్యూస్: ఇంకొల్లులోని డివిఆర్ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవానికి సోమవారం విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మార్టూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు లను సోమవారం పొదిలి బిట్స్ బెల్లంకొండ విద్యాసంస్థల సీఈవో, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం డి వి ఆర్ సైనిక్ స్కూల్ ను ప్రారంభించిన డివిఆర్ విద్యాసంస్థల సెక్రటరీ దగ్గుపాటి హితేష్ చెంచు రాము ను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

## డిజేఆర్ ట్రస్ట్‌కు లక్ష విరాళం

### ఎమ్మెల్యే దామచర్ల దంపతులకు నగదును అందజేసిన తిరుపతిరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: డిజేఆర్ ట్రస్ట్‌కు 36వ డివిజన్‌కు చెందిన మాదల తిరుపతిరావు లక్ష విరాళం అందజేశారు. సోమవారం ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ నివాసంలో దంపతులను కలిసి నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ ద్వారా ఏంపికైనా 100 మంది విద్యార్థులకు డీజేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు పూర్తిగా అయ్యే ఖర్చు అంత ట్రస్ట్ భరించడం జరుగుతంది. ఈ క్రమంలో తనవంతు సహాయంగా పేద విద్యార్థుల చదువుకు విరాళం అందజేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా దామచర్ల దంపతులు విరాళ దాత తిరుపతిరావును అభినందించారు.

# ముప్పవరంలో నారా లోకేష్‌కు ఘన స్వాగతం





పంగులూరు, మేజర్‌న్యూస్: పంగులూరు మండలానికి విచ్చేసిన మంత్రి లోకేష్‌కు తెలుగు దేశం పార్టీ నాయకులు అడుగడుగునా స్వాగతం పలికారు. ముప్పవరం, జె.పంగులూరు, ఆరికట్ల వారిపాలెం, గంగవరం గ్రామాల్లో మంత్రి లోకేష్‌కు జననీరాజనం పలికారు. లోకేష్‌కి ఎదురేగి మహిళలు హారతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జయ జయ ధ్వనాలు పలుకుతూ పుష్పగుచ్చాలు, పూలమాలలతో మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికారు. ముప్పవరంలో మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, బోరెడ్డి ఓబుల్‌రెడ్డి, గరిమిడి జగన్మోహనరావు, చిన్న ఆదిరెడ్డి, వలపర్ల సుబ్బారావు, పలు గ్రామాల నాయకులు వందలాదిమంది మహిళలు మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని లోకేష్ పై పూల వర్షం కురిపిస్తూ దారిపొడవునా ఘన స్వాగతం పలికారు. అందరికీ కరచాలనం చేస్తూ ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలుకరిస్తూ మంత్రి లోకేష్, మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముందుకు సాగారు. పలువురు యువకులు, మహిళలు లోకేష్ తో సెల్ఫీలు దిగారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

## ప్రజల అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపాలి

### 'మీకోసం'లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక వేదికలో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్, జాన్సన్ కుమార్‌లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటిజాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ–ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదు దారులతో ముఖా ముఖీగా మాట్లాడి ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువు లోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేడు, రేపు ఎంపి మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు, రేపు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి జిల్లా పర్యటన వివరాలను కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సాయంత్రం 6 ఒంగోలులో మాగుంట కార్యాలయం లో ప్రజలకు అందు బాటులో ఉంటారు. 6.30కి ఒంగోలులో స్థానిక కార్యక్రమాలలో పాలొంటారు. 7.30కి మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందు బాటులో ఉంటారు. 25వ తేదీన ఉదయం 8 ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10.30కి ఒంగోలులో త్రోవ గుంట వద్ద ఉన్న విష్ణుప్రియ కన్వెన్షన్‌లో జరుగు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర సమావేశంలో పాల్గొం టారు. మధ్యాహ్నం 2 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందు బాటులో ఉంటారు. సాయంత్రం 4 గంటలకు ఒంగోలులో టెలిఫోన్ ఎక్స్చేంజి భవనంలో జరుగు బి.ఎస్.యన్.యల్ సలహా కమిటీ సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

# ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేయాలి: ఎమ్మెల్యే



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం నియోజకవర్గంలోని పలు పాఠశాలలో ఉన్న వివిధ సమస్యల గురించి విద్యాశాఖకు చెందిన డిప్యూటీ డీఈవో, 4మండలాల ఎంఈఓ లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమా వేశంలో మార్కాపురం నియోజకవర్గంలో చదివే ప్రతి విద్యార్థి మంచి నాణ్యమైన విద్యను అభ్యసిం చుటకు తను ఏ విషయంలోనైనా చొరవ చూపటా నికి సిద్ధంగా ఉన్నానని విలువలతో కూడిన విద్యను విద్యార్థిని విద్యార్థులకు అందించుటకు గాను డిప్యూటీ విద్యాశాఖ అధికారి, నాలుగు మండలాల ఎంఈఓలను వారి విలువైనటువంటి సలహాలను తీసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని హైస్కూళ్లలో విద్యనభ్యసిస్తున్న ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు గల విద్యార్థులకు యోగ తరగతులు నిర్వహించుటకు సాధ్యాసాధ్యాలను పరిశీలించమని కోరారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నియోజక వర్గ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు మంచి నగదు బహుమతి అందించుటకు, విద్యను బోధించిన ఉపాధ్యాయులకు కూడా మంచి నగదు బహుమతి అందించుటకు నియోజకవర్గ శాసనసభ్యులుగా తాను సిద్ధంగా ఉన్నట్లు ఈ సమావేశంలో అధికారులకు వివరించడం జరిగింది. నియోజకవర్గంలోని 4 మండలాలలో ఎంత మంది ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. ఎన్ని ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి. తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈనెల 27వ తేదీన తిరిగి మరోసారి డిప్యూటీ విద్యాశాఖ అధికారి, నాలుగు మండలాల విద్యాశాఖ అధికారులు, నియోజకవర్గంలోని అన్ని హైస్కూల్లో పనిచేస్తున్న హెడ్మాస్టర్లు, ఫిజికల్ డైరెక్టర్లతో మరోసారి ఆత్మీయ సమావేశము జరపాలని కోరారు. ఈ సమావేశంలో అధికారులతో పాటు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ నిర్లక్ష్యంతో కలుషితంగా తాగునీరు

- వ్యర్థాలతో నీరు కలుషితం ప్రజల ఇబ్బందులు
- ఇనుపజాలీ ఏర్పాటు చేయాలని స్థానికుల వినతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర, ప్రజారోగ్యం సంరక్షణ లక్ష్యంగా సుపరిపాలన అందిస్తుంటే మండలకేంద్రమైన సిఎస్ పురం పంచాయితీ వారికి ఇవేమీ మాకు పట్టవంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రజలకు సరఫరా చేస్తున్న తాగునీరు కలుషితమవుతున్నా పట్టించుకోకపోవడం నిదర్శనం. మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణ ప్రజలకు స్థానిక చెరువుకట్ట ప్రక్కనఉన్న మంచినీటిబావి(జెండాబావి) నుండి దాదాపు పట్టణమంతా తాగునీటిని పంచాయతీ వాండ్లు సరఫరా చేస్తున్నారు. మంచినీటిబావి ప్రక్కనే చెరువు ఉండటం బావిలో చేతికి అందేంత లోతులో పుష్కలంగా నీరు ఉండటంతో పట్టణ ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా నీటిని సరఫరా చేస్తున్నారు. మంచి నీటి బావిని ఇటీవల పంచాయతీ నిధులు సుమారు 12లక్షల రూపాయలకు పైగా ఖర్చుపెట్టి బావిలో పూడికతీత దరులు పడకుండా సిమెంట్ కాంక్రీటు ఇతర పనులు శాశ్వతంగా నిలబడేలా చేపట్టారు. మంచి నీటి బావి ఆవరణ ప్రశాంతంగా చెట్లు ఉండటం కొందరికి జూదాలు అసాంఘిక కార్యకలాపాలకు అనువుగా ఉండటంతో పలువురు వ్యర్థాలను బావిలో వేస్తున్నారు. వ్యర్థాలు చెత్తాచెదారంతో మంచినీటిబావిలోని నీరు అంతా కలుషితం కావడం అవేనీటిని పట్టణానికి సరఫరా చేస్తుండటంతో నీటిని ఉపయోగించుకుంటున్న పలువురు ఎలర్జీ వస్తున్నట్లు కలుషితం కాకుండా మంచినీటిబావికీ జాలీ నిర్మించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా పంచాయతీవారు చర్యలు తీసుకుని మంచినీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు. మంచినీటి బావికి జాలీ ఏర్పాటు చేయాలని కలుషితనీటితో పట్టణ ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారని విషయంపై పలుమార్లు స్థానిక నాయకులు పంచాయితీ వారికి తెలిపినా పట్టించుకోకుండా వ్యవహరించడం గమనార్హం. అంతేకాకుండా మేజర్ పంచాయితీ అయిన సిఎస్ పురంలో తగినంతమంది పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పారిశుద్ధ్య నిర్వాహణ సక్రమంగా చేయడం లేదని జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టితో సి.ఎస్.పురం పట్టణ సమస్యలు పరిష్కరించాలని స్థానిక నాయకులు ప్రజలు కోరుతున్నారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని సంతరావురు గ్రామంలో అంబెద్కర్ సెంటర్ నందు సోమవారం వైద్యరంగంలో మెరుగైన వైద్య సేవలను అందిస్తూ ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వైద్య ప్రధానిగా పేరుగాంచిన ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరం నందు 300 మంది వైద్య పరిక్షలకై శిబిరంలో పాల్గోనగా డాక్టర్ రామాంజనేయులు, ఆప్తమెట్రిక్స్ లత ఆధ్వర్యంలో వారికి ఉచితంగా కంటిపరీక్షలు, ఈసీజీ,బీపీ, షుగర్ పరిక్షలు నిర్వహించి గుండె, కిడ్నీ పేషెంట్లకు వైద్యం, సూచనలు అందిచి ఉచిత మందులు అందించారు. వీరిలో దీర్ఘకాలిక, మెరుగైన వైద్య సహాయం అవసరమైన 90మంది పేషెంట్లును ఒంగోలు రిమ్స్ రిఫర్ చేసినట్లు కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ తెలిపారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ ఒంగోలు కిమ్స్ నందు వీరితో పాటు హస్పిటల్‌కి వచ్చే పేషంట్లుకు ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, రైల్వే, ఇన్సూరెన్స్ ద్వారా ఉచితంగా వైద్య సేవలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామాంజనేయులు, ఆప్తమెట్రిక్స్ లత, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.2,15,321లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 2,15,321 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా పూజాటికెట్లు ద్వారా 96,010 లడ్డుప్రసాదాలు అమ్మకం ద్వారా 37,680 శాశ్వత అన్నదాన పథకానికి 59,567 పంచామృత అభిషేకం పూజలకు 22,064 రూపాయలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం మహాప్రాకారం నిర్మాణం పలుఅభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించ నున్నట్లు దేవస్థానం అభివృద్ధి పనులకు దాతలు సహకరించాలని ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు,దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## గైనకాలజిస్ట్‌గా డాక్టర్ పి.పద్మావతి నియామకం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల లో డాక్టర్ పి పద్మావతి సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ సోమవారం గైనకాలజీ విభాగంలో బాధ్యతలు స్వీకరించారు. కావలి ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీలలో బాపట్ల ఏరియా వైద్యశాలకు నియామితులయ్యారని తెలిపారు ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కొప్పుల సిద్ధార్థ్. పూర్వపు గైనకాలజీ విభాగం డాక్టర్ విజయలక్ష్మి పల్నాడు జిల్లా నరసరావుపేట ఏరియా వైద్యశాల కు బదిలీ అయ్యారు అని తెలిపారు.

## కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: విశాఖ స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను ఐదువేల మందిని తొలగించడానికి నిరసనగా సిఐటియు బాపట్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం సిఐటియు జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి మాట్లాడుతూ అనేకమంది ప్రాణ త్యాగ ఫలితంగా సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను నేడు కేంద్ర ప్రభుత్వం ప్రవేటు పరం చేయాలన్న కుట్రలో భాగంగా కార్మికుల్ని తొలగించడం దుర్మార్గమని, కనీసం కార్మికులతో చర్చ జరపకుండా కార్మికుల ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా తొలగించటం అన్యాయమని, రాష్ట్రంలో ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడతామని ఎన్నికల సమయంలో భరోసా ఇచ్చి, నేడు అయిదు వేల మందికి ఉద్యోగాలు కోల్పోతున్న ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం శోచనీయం అన్నారు.రాష్ట్రంలో ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తమ వైఖరి ని మార్చుకొని విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ మనిలాల్, సిహెచ్ మజుందార్, నాయకులు ఎం వసంతరావు, కే శ్రీనివాస్,టీ వెంకటేశ్వర్లు,ఝాన్సీ వెంకటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు భాషలో అర్జీ పరిష్కార ధ్రువీకరణపత్రం అందించాలి

### డిఆర్ఓ గంగాధర్‌గౌడ్

సూర్యా ప్రతినిధి బాపట్ల: పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేసిన ప్రతి అర్జీదారుని సమస్య పరిష్కారమైన తదుపరి లిఖితపూర్వకంగా తెలుగులోనే బదులు ఇవ్వాలని జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ చెప్పారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో డిఆర్ఓ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు లిఖితపూర్వకంగా అధికారులకు వినతిపత్రాలను అందించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తామని జిల్లా రెవెన్యూ అధికారి హామీ ఇచ్చారు. గడువులోగా అర్జీలు పరిష్కరించాలని అధికా రులను ఆయన ఆదేశించారు. పెండింగ్ లో లేకుండా అధి కారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిష్కరించిన తదుపరి వారికిచ్చే ధ్రువీకరణ పత్రం తెలు గులోనే ఉండాలన్నారు. 70 శాతం అర్జీలకు సక్రమంగా సమాధానం ఇవ్వడం లేదని ఆయన అన్నారు. పీజీఆర్ఎస్ అర్జీలపై నిర్లిప్తంగా ఉండరాదన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. పిజిఆర్ఎస్ అర్జీలపై ఆడిట్ నిర్వహించాలన్నారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి: ఎస్సై శివకుమార్



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం టోల్ ప్లాజా సెంటర్ వద్ద వాహనాలను చందోలు ఎస్ఐ వెంకట శివ కమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి. ఆటోలో ప్రయాణించేటప్పుడు ఎక్కువ మందిని ఎక్కించరా దని ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా చేస్తే ఎంతటి వారి పైన అయినా చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు తెలియజేశారు. అతని వెంట ఏఎస్ఐ రామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## మా సమస్యను పరిష్కరించండి




బాపట్ల, మేజర్‌న్యూస్ : హిందువుల ఇళ్ల మధ్యలో క్రైస్తవ ప్రార్థన మందిరం ఏర్పాటు చేసి దెయ్యాలను వదిలిస్తాను అంటూ ఒక పాస్టర్ పెద్దపెద్ద శబ్దాలతో ఇబ్బందికి గురి చేస్తున్నాడని మా సమస్యను పరిష్కరించమంటూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ అందించారు రజక పేట వాసులు. బాపట్ల జిల్లా హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో రజక పేట ప్రజలు కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపట్ల పట్టణం 24 వ వార్డు రజక పేటలో క్రైస్తవ ప్రార్థన మందిరం ఏర్పాటు చేసి అధిక ధ్వని శబ్దాలు చేస్తూ ఇబ్బందికి గురి చేస్తున్నారని ఆ ప్రాంత ప్రజలు వెళ్లి పాస్టర్ను వివరణ కోరగా నా ఇష్టం నా ప్రార్థనా మందిరం ఎవరికైనా చెప్పుకోండి నాకేం పరవాలేదు అంటూ పాస్టర్ విజయ్ కుమార్ బెదిరిస్తున్నాడని తెలియజేశారు. మా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అధిక శబ్ద ధ్వనితో ప్రార్థనలు చేస్తున్న ప్రార్థనా మందిరాన్ని తొలగించండి అంటూ పి జి ఆర్ ఎస్ లో డిఆర్ఓ గంగాధర్ గౌడ్ కు అర్జీ ఇచ్చామని సానుకూలంగా స్పందించి పట్టణ సీఐ కు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ దేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా హిందూ చైతన్య వేదిక అధ్యక్షులు బెజవాడ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మా సమస్యను పరిష్కరించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్త నిరసనలు పిలుపునిస్తామని తెలియజేశారు.

## జగన్, సజ్జలను అరెస్ట్ చేయాలి: వేల్పూరి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: దళిత నేత వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి చెందిన సింగయ్య ను కారుతొ ఢీకొట్టి, మృతి కి బాద్యుడు అయిన పులివెందుల శాసన సభ్యులు వైయస్ జగన్ ను వెంటనే అరెస్ట్ చేయాలని కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు సిఎం చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ను డిమాండ్ చేశారు. సోమవారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ మృతి చెందిన విషయం తెలిసిన, కనీసం పోలీసుల కు సమాచారం ఇవ్వకుండా కుట్ర చేయడం,దళిత నేత ప్రాణాలు కు కనీసం విలువ ఇవ్వాలి అనే మానవత్వం జగన్ కు లేదనీ, అని శ్రీనివాసరావు పేర్కొన్నారు.దేశంలో అత్యంత నేర చరిత్ర కలిగిన జగన్ అరెస్టు పట్ల కూటమి ప్రభుత్వం ఏ మాత్రం అశ్రద్ధ చేసిన,రాష్ట్రం మాఫియా, గూండా,రౌడీల ప్రదేశ్ గా మారుతుందని శ్రీనివాసరావు హెచ్చరించారు. అదేవిధంగా జగన్ వద్ద పెద్ద పాలేరు గా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతి రాజధాని ఏరియా మహిళలను సంకరజాతి అని, రాక్షసులు, పిచాసులు అని అవమానం చేసిన కారణంగా వెంటనే అరెస్ట్ చేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.చట్టం అందరికీ సమానంగా పని చేయాలని,కొందరికి చుట్టం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సింగయ్య మృతి పట్ల తప్పుడు ప్రకటనలు చేసిన గుంటూరు జిల్లా ఎస్.పి.సతీష్ కుమార్ ను వెంటనే డిస్మిస్ చేయాలని వేల్పూ రిడిమాండ్ చేశారు.

## యువత మోసాలపై అప్రమత్తం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం పార్టీ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు అన్నారు. సోమవారం వైయస్సార్ పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపు అన్ని జిల్లా కేంద్రాల వద్ద యువత పోరు నిర్వహిస్తున్నందున మండలం నుండి వైయస్సార్ పార్టీ నాయకులు సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, తాతపూడి నాని, ఎలుక రమణయ్య, వెలిగండ్ల వైయస్సార్ పార్టీ నాయకులు సోము బాలస్వామి రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## కమ్మవారిపాలెంలో కోదండరాముని కల్యాణం

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లగూడూరు పంచాయతీ పరిధిలోని కమ్మవారిపాలెం గ్రామంలో వెలసి ఉన్న కోదండ రామస్వామి దేవాలయంలో సోమవారం సీతారాముల కళ్యాణ మహోత్సవం గ్రామస్థుల సహకారంతో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. దేవస్థాన ప్రాంగణమంతా పూలతో అలంకరించగా వేదమంత్రోచ్చారణల నడుమ కళ్యాణోత్సవం వైభవంగా సాగింది. ఈ కార్యక్రమానికి పురోహితుడు కొల్లూరు రవికిరణ్ శర్మ అధ్వర్యం వహించగా గ్రామ ప్రముఖులు గురజాల శ్రీనివాసులు (ప్రజాపతి), గుర్రం రమణయ్య, పాతర్లపల్లి రాజేంద్ర, దుద్దుకూరు వెంకటేశ్వర్లు, పత్తిపాటి నరసయ్య, ఇర్ల కోనయ్య, తన్నీరు రాములు తదితరులు పాల్గొని దర్శనం చేసుకున్నారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు.గ్రామస్థుల ఉత్సాహం, సమష్టి శ్రమతో కళ్యాణ మహోత్సవం అందంగా కొనసాగింది. మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంగళవాయిద్యాల నడుమ మేళతాళాలతో సాగిన ఈ వేడుక శ్రీరాముని సాకారంగా తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

## శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి నివాళులర్పించిన బిజెపి నాయకులు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా సోమవారం పటేల్ నగర్ లోని జిల్లా భాజపా కార్యాలయంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు బాల నారాయణ ఆధ్వర్యంలో బీజేపీ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బాల మాట్లాడు తూ స్వతంత్రం వచ్చిన తరువాత ఏర్పడిన ప్రభుత్వం లో మంత్రిగా పని చేస్తూ జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ వున్న ఆర్టికల్ 370 ను రద్దు చేయాలని పోరాటం చేసి మంత్రిపదవికి రాజీనామా చేసి భారతీయ జనసంఘ్ ను స్థాపించి తన పోరాటాన్ని సాగిస్తూ కాశ్మీర్లో హత్య చేయబడ్డారని ఆయన మరణం ఇప్పటికీ మిస్టరీగానే ఉందని కాలక్రమేనా జనసంఘ్ భారతీయ జనతా పార్టీ గా రూపాంతరం చెందిన తరువాత అద్వానీ వాజపేయి వంటివారు కాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తి హోదా రద్దుచేయాలని ఉద్యమాలు చేసినా అప్పటి రాజకీయ పరిస్థితుల కారణంగా చేయలేకపోయారని, ఇప్పటి ప్రధాని మోదీ ప్రభుత్వం 370 ఆర్టికల్ ను రద్దు చేయడం ద్వారా జమ్మూ కాశ్మీర్ భారత్ లో అంతర్భాగమని ప్రపంచానికి చాటిచెప్పి ఆయనకు నిజమైన నివాళి అర్పించారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్, తిలక్, శ్రీనివాసులు, శ్రీనివాస రాజు, పేరిరెడ్డి, అడపాల శ్రీరామయ్య, ప్రసాద్, రత్తయ్య, సూరిబాబు, కృష్ణ ప్రసాద్, రజని తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



బల్లికురవ మేజర్‌న్యూస్: ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి గ్రామీణా ప్రాంతల ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మొదలగు అంశాలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం సాదా సీదాగా సాగింది. సోమవారం మండల కేంద్రంలో మండల పరిషత్‌లో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఉదయం 11 గంటలకు మొదలు కావాల్సిన సమావేశం ఒంటి గంటలకు మొదలైంది. సమావేశానికి హాజరైన అధికారులు వారు ముందుగా తయారు చేసుకున్న స్క్రిప్ట్ చదివి వినిపించారు.సమావేశంలో ఎంపీడీవో కుసుమ కుమారి, జట్పిటిసి చింతల అంజలి శ్రీనివాస్, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు. గైర్హాజరైన సర్పంచలు, ఎంపీటీసీలు, అధికారులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్వసభ్య సమావేశంలో సమస్యలను లెవనెత్తి పరిష్కారించు కోవాల్సిన భాద్యత ప్రజాప్రతినిధులపై ఉంది. అదేవిధంగా ఆర్ అండ్ బి అధికారి, సాంఘిక సంక్షేమం, ఎక్సైజ్, పోలీసు తదితర పలు శాఖల అధికారులు సమావేశానికి హాజరు కాలేదు.

# అంగన్వాడీల సమస్యలపై సానుకూలంగా స్పందించండి



సూర్యా ప్రతినిధి బాపట్ల: అంగన్వాడీలా సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని లేని నేపథ్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు అంగన్వాడీ వర్కర్స్ , హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పి రేఖ ఎలిజిబెత్, జిల్లా అధ్యక్షురాలు కే ఝాన్సీ. బాపట్ల కలెక్టరేట్ కార్యాలయం పీజిఆర్ఎస్ గ్రీవెన్స్ లో అంగన్వాడీల సమస్యలపై అర్జీ అందించారు అంగన్వాడీల యూనియన్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగి అని సంబోధించకూడదని వేతనాలు పెంపుదల చేయాలని కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చమన్నారు. అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ కి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీల సమ్మె సందర్భంగా అనేక హామీలు ఇచ్చే ఇప్పుడు ఆదాయపరిమితులు నిబంధనలు పెట్టి గ్రామీణ ప్రాంతంలో పదివేలు గౌరవ వేతనం పొందుతున్నారు అంటూ తల్లికి వందనం ఇవ్వకపోవడం మోసం చేయటమే, వితంతు వికలాంగుల పెన్షన్స్ రేషన్ కార్డ్స్ ఇళ్ల స్థలాలు రైతు సుఖీభవ లాంటి మొదలైన సంక్షేమ పథకాలు కూడా అందకుండా ఉండేలాగా ప్రభుత్వ ఉద్యోగి అనే పదం తొలగించకపోవడం అంటే ఈ ప్రభుత్వానికి గత ప్రభుత్వానికి ఏమీ తేడా లేదు అన్నారు. వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి స్పందించకపోవడం వల్ల అంగన్వాడీలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అంగన్వాడీల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని లేని నేపథ్యంలో పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ మనిలాల్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ మంజూదర్, సిఐటియు అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ బాపట్ల జిల్లా నాయకులు కే శరత్, శైల శ్రీ, అనిత, వై మేరీ మనీ, బ్యులా, ఎన్ కృష్ణకుమారి, డి జ్యోతి, బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎండోమెంట్ భూముల కౌలు వేలం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతలపాడు లోని చెన్నకేశవ స్వామి, త్రిపురాంతక స్వామి వారి ఆలయాలలో సోమవారం ఎండోమెంట్ భూముల కౌలు వేలం నిర్వహించారు. ఈ వేలం పాటలలో రైతులు పోటీ పడడంతో భూములు కౌలు పెరిగిపోయినవి. గతంలో ఈ భూములకు సంబంధించి 12, లక్షల 65 వేల రూపాయలు కౌలు వేలం పాటలలో లభించగా నేడు 14వ లక్షల 85 వేల రూపాయలకు పెరిగినవి. మూడు సంవత్సరాల పాటు కౌలు వేలం పాటలను నిర్వహించారు. ఈ ఏడాది రెండు లక్షల ఇరవై వేలు రూపాయలు ఆయా భూములకు పాటల్లో కౌలు పెరిగినది. ఎండోమెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్. నారాయణరెడ్డి పర్యవేక్షణలో ఈ భూములకు కౌలు వేలం పాటలను నిర్వహించారు. చెన్నకేశవ స్వామి దేవస్థానానికి సంబంధించి వీర్లవారికుంట బొడ్డువారిపాలెం గ్రామ పరిధిలోని సుమారు 8 ఎకరాలకు కౌలు వేలం పాటలను నిర్వహించగా రెండు లక్షల 77 వేల రూపాయలు పలికినవి. సంతనూతలపాడులోని చెన్నకేశవ స్వామి దేవస్థానానికి సంబంధించి మైనంపాడు, బొడ్డువారిపాలెం, చంద్రపాలెం, గుడిపాడు, గురువారెడ్డి పాలెం గ్రామాల పరిధిలో 30 ఎకరాల 74 సెంట్లు భూములకు ఐదు లక్షల 94 వేల రూపాయలు పలికినవి. సంతనూతలపాడులో గల త్రిపురాంతక స్వామి దేవస్థానానికి సంబంధించి బొడ్డువారిపాలెం, గురువారెడ్డి పాలెం, చంద్రపాలెం గుడిపాడు, సంతనూతలపాడు, గ్రామాల పరిధిలో గల 66 ఎకరాలకు ఆరు లక్షల 14 వేల రూపాయలు కౌలు వేలం పాటల పలికినవి. రైతులు పోటా పోటీగా పాల్గొన్నారు. ఈ కౌలు వేలం పాటలను సంతనూతలపాడు ఎండోమెంట్ టెంపుల్స్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సంతనూతలపాడులోని చెన్నకేశవ, త్రిపురాంతక స్వామి వారి ఆలయాల్లో ఈ కౌలు వేలం పాటలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరువాది గ్రూప్ టెంపుల్స్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి.శ్రీనివాస్ బాబు, ఎండోమెంట్ శాఖ ఉద్యోగులు పి.రవీంద్ర బాబు, పి.మురళీకృష్ణ, కే.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న సార్వత్రిక సమ్మె



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వచ్చే జూలై 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు, పాఠశాల ఆయాలూ, ఆశా వర్కర్స్, వెలుగు యానిమేటర్సు డిమాండ్స్ మీద సమ్మె నోటీసు వారి కార్యాలయాలలో సంబంధిత అధికారులకు అందజేయడం జరిగినది. ముందుగా మధ్యాహ్న భోజన కార్మికులు, పాఠశాల ఆయాలు విద్యా వనరుల కేంద్రం అధికారి ఎం.వి.దాస్ ప్రసాద్‌కి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఒప్పంద జీవోలు విడుదల చేయాలని, నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 20 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, మెనూ చార్జీలు ఒక్కొక్క విద్యార్థికి కనీసం 20 రూపాయలు ఇవ్వాలని, మధ్యాహ్న భోజన పథకంలో కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలు మరియు కేంద్రీకృత వంట శాలపై నిషేదించాలని, ప్రైవేటీకరణ ఆపాలని పాఠశాల ఆయాలకు ప్రతినెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, స్కూలు ఆయాలకు వేసవి సెలవుల్లో పనిచేసినందుకు సగం వేతనం కాకుండా పూర్తి వేతనం ఇవ్వాలని, కార్మికుల మీద పనిభారం తగ్గించాలని, వర్కర్ల సంఖ్యను పెంచాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, కాల పరిమితి సర్కులర్ రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 2019 నుండి రిజిస్ట్రేషన్ అయిన బకాయిలు విడుదల చేయాలని, కోర్టు ఉత్తర్వులు స్టే అమలు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని, తదితర డిమాండ్స్ మీద ప్రభుత్వ వైద్య అధికారి పి.మౌనికకు, ఏపీ వేలుగు కంప్యూటర్ ఆపరేటర్ ఎస్.కె. సమీరాకు నోటీసులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు, పాఠశాల ఆయాలు, ఆశ ,వెలుగు ఈవో ఏ యూనియన్ అధ్యక్షులు మల్లెల రాణి, అలేఖ్య, జి.నాగమ్మ, కే.వరలక్ష్మి, మరియమ్మ, వై.జయమ్మ, బాలంకమ్మ, అంజమ్మ, లక్ష్మమ్మ, అచ్చమ్మ, జయమ్మ, బాల అంకమ్మ పాల్గొన్నారు.



## బికెవి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి పనులు అడ్డుకున్న రైతులు

**- భూనష్టపరిహారం చెల్లించాలని వినతి**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బెంగుళూరు కడప విజయవాడ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారికి భూములు కోల్పోయిన రైతులు తమకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సోమవారం బికెవి రహదారి నిర్మాణ పనులను అడ్డుకుని పనులు చేపట్టకుండా ముళ్లకంప వేశారు. మండల కేంద్రమైన సి.ఎస్.పురం సమీపంలోని సి.ఎస్.పురం, డిటిపల్లె, ముండ్లపాడు గ్రామాల రెవెన్యూ పరిధిలో పలువురు రైతులు గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన వ్యవసాయ భూములను సాగుచేసుకుని జీవనాధారం పొందుతుండగా బికెవి జాతీయ రహదారి నిర్మాణంలో ఆయా గ్రామాలకు చెందిన రైతులు భూములు పోతుండగా రెవెన్యూ అధికారులు ఉన్నతాధికారులకు ప్రభుత్వభూమి అని నివేదికలు ఇవ్వడంతో రైతులకు భూనష్టపరిహారం అందలేదు. తమకు వ్యవసాయ జీవనాధారంగా ఉన్న భూములు జాతీయ రహదారి నిర్మాణంలో పోతున్నందున నష్టపరిహారం చెల్లించాలని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి దృష్టికి అదేవిధంగా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎమ్మెల్యే నష్టపరిహారం అందించడానికి చర్యలు తీసుకోవాలని సూచించినా ఇంతవరకు నష్టపరిహారం చెల్లించకుండా రహదారి నిర్మాణాలు చేపడుతున్నారని తమ సమస్యను పరిష్కరించి భూముల నష్టపరిహారం చెల్లించిన తరువాత నిర్మాణాలు చేపట్టాలని అడ్డుకున్న విషయం తెలిసి అక్కడికి వచ్చిన రెవెన్యూ అధికారులకు రైతులు తెలిపారు. ఇదే విషయంపై స్థానిక తహశీల్దార్ హుస్సేన్‌ను వివరణ కోరగా గతంలో అధికారులు ప్రభుత్వభూమి కింద నివేదికలు ఇచ్చినందున నష్టపరిహారం అందలేదని రైతులను పిలిపించి ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించడానికి కృషిచేస్తానని బికెవి జాతీయ రహదారి పనులను అడ్డగించవద్దని రైతులకు సూచించినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా రహదారి నిర్మాణం అడ్డుకునేందుకు రైతులు మహిళలు భారీసంఖ్యలో రావడంతో బికెవి గుత్తేదారులు నిర్మాణ పనులు నిలుపుదల చేశారు.